క్లుప్తంగా

ఘనంగా గ్యార్మీ పండుగ



ఇబ్రహీంపట్నం: పశ్చిమ ఇబ్రహీంపట్నంలోని మసీదు వద్ద గ్యార్మీ పండుగ వేడుకలు మసీదు కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. జగద్గురువు షేక్ మహబూబ్ సుభానీని స్తుతిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌసేపాక్ చిహ్నంగా పురవీధుల్లో జెండా ఊరేగించారు.

సామాజిక న్యాయం నినాదం జగనన్న విధానం

మైలవరం: సామాజిక న్యాయం నినాదాన్ని ముఖ్యమంత్రి జగన్ తన విధానంగా మార్చుకున్నారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక న్యాయానికి సరైన నిర్వచనమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అని, ఆయన నాయకత్వంలోనే పేదల ఆర్థిక స్వావలంబన సాధ్యమని అన్నారు. సామాజిక సాధికార బస్ యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

స్పందనతో సమస్యలు పరిష్కారం

తిరువూరు: రెవెన్యూ సంబంధ సమస్యలను స్పందన కార్యక్రమంలో తెలియజేస్తే సత్వరం పరిష్కరిస్తామని తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కొత్తా మాధవి తెలిపారు. గురువారం ఆమె ‘సాక్షి’తో మాట్లాడుతూ తహసీల్దార్ల వద్ద పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తగు పరిష్కారం చూపుతామన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై దృష్టి సారిస్తామని, అన్ని శాఖల సమన్వయంతో తిరువూరు డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడుపుతామని చెప్పారు. భూముల రీసర్వే త్వరితగతిన పూర్తి చేసేందుకు రైతులు సహకరించాలని కోరారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలి



మునునూరు: రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లోనూ సత్తా చాటాలని ఎంఈఓ బీవీ సుబ్బారావు ఆకాంక్షించారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరుగనున్న రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు రమణక్కపేట హైస్కూల్ నుంచి ఎంపికైన విద్యార్థినులను గురువారం ఆయన అభినందించారు. రమణక్కపేట హైస్కూల్ తరపున అండర్-19 విభాగంలో ఎంపికైన కీర్తన, ఎం.తేజశ్రీ అసమాన ప్రతిభ కనపర్చి, కృష్ణాజిల్లా బాస్కెట్‌బాల్ జట్టుకు విజయం చేకూర్చాలన్నారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులను, పీఈటీ వాకా నాగరాజును, హెచ్ఎం పీవీఎస్ రామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్డీవో కార్యాలయ ఏవోకు వీడ్కోలు



తిరువూరు: తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయ పాలనాధికారిగా పనిచేస్తూ ఉద్యోగోన్నపై గుంటూరు జిల్లా డిప్యూటీ కలెక్టరుగా బదిలీ అయిన బి.నారాయణకు బుధవారం రాత్రి డివిజన్ అధికారులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కొత్తా మాధవి, తహసీల్దార్లు సురేష్‌బాబు, బాలకృష్ణారెడ్డి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది నారాయణను సత్కరించారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీపీఎం ప్రచారం

తిరువూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు జరుపుతున్న ప్రయత్నాలను ఎండగడతామని సీపీఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డీవీ కృష్ణ అన్నారు. తిరువూరు సీపీఎం కార్యాలయంలో గురువారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబరు 15న ప్రజారక్షణ భేరి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

సాగుకు మార్గం సుగమం

- దశాబ్దాల నిరీక్షణకు తెర దించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్
- రూ.25లక్షలతో పులివాగుపై లోలెవెల్ వంతెన నిర్మాణం



చెర్వుమాధవరం గ్రామంలో పులివాగుపై ఇటీవల నిర్మించిన లోలెవెల్ వంతెన

జి.కొండూరు: ఒక వైపు గ్రామం, మరో వైపు వ్యవసాయ భూములు, మధ్యలో పులివాగు వెరసి దశాబ్దాలుగా ఆ గ్రామ రైతుల కష్టాలు వర్ణనాతీతం. వరద వస్తే వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ప్రాణాలను సైతం పణంగా పెట్టి వాగులో నడక సాగించిన ఆ గ్రామ రైతుల కష్టాలకు తెర పడింది. వాగుపై వంతెన నిర్మాణంతో రైతుల కష్టాలు తీరాయి.

ఎమ్మెల్యే చొరవతో...

జి.కొండూరు మండలం చెర్వుమాధవరం గ్రామంలో ఆ గ్రామం ఏర్పడిన నాటి నుంచి రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లాలంటే పులివాగు దాటి వెళ్లాల్సి రావడంతో నరకయాతన పడేవారు. అయితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెర్వుమాధవరం గ్రామస్తులు తమ సమస్యను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, పులివాగుపై వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.25 లక్షలు మంజూరు చేయించి వెంటనే లోలెవెల్ వంతెనను నిర్మించారు. దీనితో రైతుల దశాబ్దాల సమస్యకు తెరపడింది.

ఉమా కన్నెత్తి చూడలేదు...

గత ప్రభుత్వంలో నియోజకవర్గ ఎమ్మెల్యే దేవినేని ఉమామహేశ్వరరావు పదేళ్లు ఎమ్మెల్యేగా, ఐదేళ్లు రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రిగా ఉండి కూడా రైతుల అభ్యర్థనను ఏనాడూ పట్టించుకోలేదు. నియోజకవర్గానికి నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన వసంత వెంకట కృష్ణప్రసాద్ రైతుల కష్టాలను గుర్తించి వెంటనే సమస్యను పరిష్కరించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మా కష్టాలు తీరాయి



మా గ్రామం ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయ పనులకు వెళ్లాలంటూ నరకయాతన పడుతున్నాం. వర్షాకాలం వచ్చిందంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వచ్చేది. వంతెన నిర్మించడంతో మాకు కష్టాలు తొలగిపోయాయి. ఎమ్మెల్యేకి, ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

–రంగిశెట్టి శ్రీనివాసరావు, రైతు, చెర్వుమాధవరం

గత ప్రభుత్వంలో కన్నెత్తి చూడలేదు



మా గ్రామ రైతులు వాగు దాటి వెళ్లాలంటే నరకయాతన పడుతున్నా గత ప్రభుత్వంలో దేవినేని ఉమామహేశ్వరరావు ఇరిగేషన్ మంత్రిగా ఉండి కూడా కన్నెత్తి చూడలేదు. ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ దృష్టికి తీసుకెళ్లాం. వెంటనే లోలెవెల్ వంతెన నిర్మించారు. మా గ్రామ రైతులంతా రుణపడి ఉంటాం.

–చొక్కం జవహర్, రైతు, చెర్వుమాధవరం

మళ్లీ జగనన్నను సీఎం చేద్దాం

ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు



ఆగిరిపల్లి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

ఆగిరిపల్లి: రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకు రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను గెలిపించుకుని మరోసారి సీఎంను చేయాలని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పిలుపునిచ్చారు. స్థానిక పొన్నం కల్యాణ మండపంలో గురువారం ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలు, చంద్రబాబు ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నవంబర్ నెలలో ప్రారంభిస్తామని, ఈ కార్యక్రమానికి ప్రతి పంచాయతీలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు ప్రజలకు వివరించి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల అనూష, జెడ్పీటీసీ సభ్యుడు పిన్నిబోయిన వీరబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పలగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు పావన జ్యోతి సుజనకుమారి, ఎంపీటీసీ సభ్యులు సాదం గోపి, నాగుల్ మీరా, సచివాలయాల కన్వీనర్ భాస్కర్ ప్రసాద్, ఆగిరిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిమటా శ్రీనివాసరావు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మళ్లీ సీఎంగా జగనే రావాలి

నూజివీడు: అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించుకుని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే అంశంపై వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు, గృహసారథులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంతో నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు పాలనకు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు తేడాను ప్రజలకు వివరించాలని, గ్రామాల్లో ఉండే తటస్థ ఓటర్లను కలుసుకుని వారికి ప్రభుత్వ పరిపాలన గురించి వివరించాలన్నారు. ఎన్నిపార్టీలు కలిసివచ్చినా ఢీ కొట్టడానికి వైఎస్సార్‌సీపీ సిద్ధంగా ఉందన్నారు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న సీఎం వైఎస్ జగన్ రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. 2024 ఎన్నికల తరువాత టీడీపీ అడ్రస్సు గల్లంతు కావడం ఖాయమన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పగడాల సత్యన్నారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, ఏపీ విద్యా మౌలిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ కలగర వెంకటేశ్వరరావు, ఎంపీపీ ఆరేపల్లి శిరీష, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము ప్రసంగించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నూజివీడు మండల అధ్యక్షుడు పోలిమెట్ల శివ, నాయకులు ఆరేపల్లి రాంబాబు, లావు నాగ వరప్రసాద్, గాదెరెడ్డి రంజిత్‌రెడ్డి, పాలడుగు నాని తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంత సమాజమే ప్రభుత్వ ధ్యేయం

తిరువూరు శాసనసభ్యుడు రక్షణనిధి



తునికిపాడులో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందజేస్తున్న జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి

తునికిపాడు(గంపలగూడెం): రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యవంతులు కావాలన్నదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయం అని, అందుకోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్టు తిరువూరు శాసనసభ్యుడు రక్షణనిధి తెలిపారు. గంపలగూడెం మండలం తునికిపాడులో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యులు ఏవిధంగా సేవల్ని అందజేస్తున్నదీ ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. శిబిరంలో 360 మంది రోగులను వైద్యులు పరిశీలించి వారికి ఉచితంగా మందులను అందజేశారు. మహిళలకు పౌష్టికాహారం తయారీపై అవగాహన కల్పించేలా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సిబ్బంది పౌష్టికాహార స్టాల్‌ను ప్రదర్శించారు. ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కోట శామ్యూల్, సర్పంచ్ నిడికొండ మాధవి, ఎంపీటీసీ సభ్యులు వేల్పుల విజయమ్మ, సొసైటీ అధ్యక్షుడు వేల్పుల చిన్న పిచ్చియ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కోట దాసు, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు చెరుకు నర్సారెడ్డి, ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి, తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంఈఓ నరశింహారావు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలు

రెడ్డిగూడెం: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డి తెలిపారు. రెడ్డిగూడెం గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గడప వద్దకే వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. గ్రామాలలో జరిగే సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఆరు నెలలకొకసారి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం సీడీపీఓ కుమారి ఆధ్వర్యంలో గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల నుంచి అందించే పోషక ఆహార పదార్థాల స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ మల్లాది రాణి, రైతు సలహా మండలి అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ మైలమాల కాంతారావు, వార్డు మెంబర్ ఇమ్మానియేలు, ఎంపీడీఓ విష్ణుప్రసాద్, తహసీల్దార్ పాల్, వైద్యాధికారి చెన్నకేశవరావు, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్లు, ఆరోగ్య మిత్ర, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బతుకమ్మ ఊరేగింపు



బతుకమ్మ ఊరేగింపు చేస్తున్న ఆర్యవైశ్య మహిళలు

విస్సన్నపేట: స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మను ఆర్యవైశ్య మహిళలు గురువారం సాయంత్రం ఊరేగించారు. తంగేడు పూలు, బంతిపూలతో అందంగా బతుకమ్మను అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. స్థానిక గంధం అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన బతుకమ్మను మహిళలు కోలాటం ఆడుతూ ఊరేగింపు నిర్వహించారు.

చనుబండలో...

చాట్రాయి: మండలంలోని చాట్రాయి, చనుబండ మెయిన్ బజారు, యాదవ బజారులో గురువారం బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తంగేడు పూలతో తయారు చేసిన బతుకమ్మను తలపై పెట్టుకుని పాటలు పాడుకుంటూ కోలాటంతో ‘బతుకమ్మ బతుకమ్మ మా ఇంట ఇలవేల్పమ్మా’ అంటూ గ్రామంలో ఉత్సాహంగా డీజే సౌండ్ బాక్సులతో ఊరేగించారు. అనంతరం చెరువులో నిమజ్జనం గావించారు.

సంక్షిప్త వార్తలు

కల్యాణమస్తు పథకం కింద బంగారు నాణేల అందజేత

చాట్రాయి: కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారులకు కల్యాణమస్తు పథకం లబ్ధిని గురువారం పంపిణీ చేశారు. మండలంలోని తుమ్మగూడెం పాల కేంద్రంలో పాలు పోస్తున్న చీకటి శ్రీనివాసరావు, మందలపు సీతారామయ్య కుమారుల వివాహం అయిన సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో కల్యాణమస్తు పథకం కింద రూ.20 వేల విలువ చేసే బంగారు నాణేలను అందజేశారు.

ఈ–క్రాప్ జాబితాల ప్రదర్శన

మునునూరు: మండలంలోని అన్ని వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్-2023 ఈ-పంట నమోదు జాబితాలను ప్రదర్శిస్తున్నట్లు వ్యవసాయాధికారి మధుమోహన్ చెప్పారు. లోపూడి ఆర్బీకేలో సర్పంచ్ పేరం కృష్ణ అధ్యక్షతన గురువారం నిర్వహించిన గ్రామసభలో తాత్కాలిక ఎంపీపీ రాజానాయన చేతుల మీదుగా ఈ-పంటల నమోదు వివరాల జాబితాలను విడుదల చేశారు. రైతులందరూ జాబితాల్లో తమ వివరాలను పరిశీలించుకుని, సందేహాలు ఉంటే ఆర్బీకేల్లోని సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ఎంపీడీఓ జి.రాణి, వార్డు సభ్యులు,ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

నెలాఖరుకు ఈ–క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి

గంపలగూడెం: ఖరీఫ్ సీజన్లో వివిధ రకాల పైర్లు సాగుచేసిన రైతులు ఈ నెలాఖరుకు ఈ క్రాప్ బుకింగ్, కేవైసీ పూర్తి చేసుకోవాలని ఏఓ సాయిశ్రీ తెలిపారు. రైతులు చేర్పులు మార్పులు ఉంటే ఈనెల 30వ తేదీ లోగా తెలియజేయాలన్నారు.

అనుముల్లంక పాఠశాలకు రూ.50 వేల వితరణ

అనుముల్లంక(గంపలగూడెం): అనుముల్లంక ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన కందికొండ జమలారెడ్డి కుమారుడు కందికొండ అప్పిరెడ్డి గురువారం రూ.50వేలు వితరణగా హెచ్ఎం రంగారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా దాత అప్పిరెడ్డిని హెచ్ఎం, ఉపాధ్యాయులు సన్మానించారు.

కళాశాల బస్‌ను ఢీకొన్న కారు

మైలవరం: కళాశాల బస్‌ను వెనుక నుంచి వచ్చి కారు ఢీకొన్న సంఘటన మైలవరం చంద్రబాబు నగర్ రింగ్ సెంటర్‌లో గురువారం సాయంత్రం జరిగింది. తిరువూరు వైపు నుంచి అతి వేగంగా వెళుతున్న కారు ముందు వెళుతున్న కాలేజ్ బస్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది. మద్యం మత్తులో కారు నడిపినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన సమయంలో కారులో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నూజివీడు: కుమార్తెను హాస్టల్‌లో దించడానికి వెళుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. చాట్రాయి మండలం కొత్తగూడెంకు చెందిన గొడవర్తి మహేష్ గురువారం స్కూటీపై తన కుమార్తెను తీసుకుని కృష్ణాజిల్లా గన్నవరం మండలం వీరపనేనిగూడెంలోని గురుకుల పాఠశాల హాస్టల్‌లో దించేందుకు తీసుకెళుతుండగా నూజివీడు నుంచి తిరువూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ఘటనలో కుమార్తె క్షేమంగా బయటపడగా, మహేష్‌కు గాయాలయ్యాయి.

కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు ప్రారంభం

ఇబ్రహీంపట్నం: ఆర్టీసీలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎ.సుబ్రహ్మణ్యం కోరారు. స్థానిక డిపో ఆవరణలో గురువారం ఆర్టీసీ ఉద్యోగులకు మాసోత్సవాల విధివిధానాలు తెలియజేశారు.

చెకుముకి సైన్స్ సంబరాలకు ఏర్పాట్లు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వచ్చే నెల 10 నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల మురళీ మోహన్ తెలిపారు. కొండపల్లి శాఖ అధ్యక్షుడు ఎస్.నాగరాజు అధ్యక్షతన డాక్టర్ మోహనరావు ట్రస్ట్ వైద్యశాలలో గురువారం జరిగిన సమావేశంలో సైన్స్ సంబరాల వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు.

ఖాదీ మహోత్సవం సందర్భంగా పోటీలు

మైలవరం: ఖాదీ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మైలవరం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ బాలు అధ్యక్షతన మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మండల స్థాయి పోటీలు స్థానిక ఎస్ఎస్‌కే హైస్కూల్‌లో జరిగాయని, వక్తృత్వ పోటీలలో ప్రథమ స్థానం ఎస్‌కే గుల్నారా, ద్వితీయ స్థానం ఎస్.మణిశంకర్, తృతీయ స్థానం ఎన్. తేజశ్రీ నాగ సింధు, వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానం ఎస్.శృతి, ద్వితీయ స్థానం జె.భవ్యశ్రీ, తృతీయ స్థానం ఎస్‌కే అమీరా పొందినట్లు ఎంఈఓ తెలిపారు. వీరు శుక్రవారం విజయవాడ బిషప్ అజరయ్య హైస్కూల్‌లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ నెల 31న క్విజ్ పోటీలు జరుగుతాయని, ఎవరైనా పాల్గొనవచ్చని ఎంఈఓ తెలిపారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

తునికిపాడు(గంపలగూడెం):ఫ్లోరైడ్ రహిత మంచి నీటిని సరఫరా చేసేందుకు గ్రామంలో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి తెలిపారు. గంపలగూడెం మండలం తునికిపాడులో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా గ్రామస్తుల విజ్ఞప్తి మేర ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన నిధులను కేటాయించినట్లు చెప్పారు.

రాష్ట్ర విద్యా ప్రగతి సర్వే పరీక్ష బాధ్యతగా నిర్వహించాలి

మునునూరు: అన్ని పాఠశాలల్లో మూడు, ఆరు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న రాష్ట్ర విద్యా ప్రగతి సర్వే పరీక్షను బాధ్యతగా నిర్వహించాలని ఎంఈఓ బీవీ సుబ్బారావు హెచ్ఎంలను ఆదేశించారు. ఎంఈఓ కార్యాలయంలో అన్ని పాఠశాలల హెచ్ఎంలతో గురువారం సమావేశం నిర్వహించారు. పరీక్ష నిర్వహణ విధానాన్ని హెచ్ఎంలకు వివరించారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు దాసు, మోహన్‌రావు, నాగశిరోమణి పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

నూజివీడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందనడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమే నిదర్శనమని ఎంపీపీ ఆరేపల్లి శిరీష అన్నారు. మండలంలోని వెంకటాయపాలెంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు.

హైవేపై వాహనాలు తనిఖీ చేసిన ఆర్టీవో

ఇబ్రహీంపట్నం: ఆర్టీవో అధికారులు గురువారం 65వ నంబర్ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు వచ్చి తిరుగు ప్రయాణంలో వెళ్తున్న వాహనాలను ఆర్టీవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో పలువురు ఆర్టీవో శాఖ అధికారులు తనిఖీ చేశారు. వాహన రికార్డులతో పాటు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలకు అపరాధ రుసుం వసూలు చేశారు.

జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపిక

ఆగిరిపల్లి: ఈ నెల 14న తెలంగాణలో నిర్వహించిన అండర్-19 కబడ్డీ చాంపియన్ షిప్ పోటీల్లో మండలంలోని తోటపల్లికి చెందిన హీల్ స్కూల్ బాలికలు మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారు. నవంబర్‌లో పంజాబ్‌లో జరిగే జాతీయ కబడ్డీ పోటీలకు 12 మంది ఎంపికయ్యారు. హీల్ బాలుర జట్టు కూడా ద్వితీయ స్థానం సాధించి వచ్చే నవంబర్‌లో హర్యానాలో నిర్వహించే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. తత